
చీకటి! చీకటి!! ఆ చీకటిలో ఆమె ముఖాన్ని...
కాంక్షగా వెలరేగే వివశత్వాన్ని...
చూడాలన్న బలీయమైన అతని కోరికకి...?

# ఓ వెన్నెల రాత్రి

శృంగారకథ

అక్కపెద్ది వెంకటేశ్వర శర్మ



కిర్రుమన్న మంచం చప్పుడుకు తేలు కుట్టిన దొంగల్లా గప్‌చిప్‌గా కదలకుండా ఉండిపోయారిద్దరూ

బయట వరండాలోంచి తండ్రి దగ్గు వినిపిస్తోంది.

చీకటి... బెడ్‌లైట్ వెలుతురు కూడాలేని చిమ్మచీకటి గదిలో... పెనవేసుకున్న జంట పాముల్లా ఉన్న యిద్దరూ ఊపిరి బిగబట్టారు..

'వెధవ నవారు మంచం' సన్నగా విసుక్కున్నాడు హరి. ఆ మాటకి నిశ్శబ్దంగా నవ్వింది సునీత. అతని ముక్కుని కుడిచేత్తో సుతారంగా పిండుతూ అంది.

'మెల్లిగా!. ష్...'

గాజుల శబ్దం కాకుండా చాటేన మోచేతిదాకా తీసుకుంది. దిండు మీదకి జరిగి రెండు చేతులతో అతన్ని ఆహ్వానించింది.

మరోసారి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వంగాడు

"సునీ! యూ ఆర్ ఫెంటాస్టిక్"

అతని మెడ చుట్టూ చేతులు బిగించి గుండెల మీదకి లాక్కుంది. ఆవేశం కోరిక ఆకాశమంత ఎత్తుకు ఎగసింది. పెదాల మధ్య అమృతం తీయగా వెచ్చగా స్పర్శ వెకుముకిరాళ్ళలా చీరకుచ్చిళ్ళ మీదకి చెయి పోనిచ్చాడు.

ప్లీజ్! వారింపుగా తన చేత్తో ఆపేసింది. నిరాశగా చేతిని వెనక్కి తీసుకున్నాడు.

ముక్కుకి ముక్కు రాపిడిచేస్తూ ముక్కెర గింతలు పెడుతోంది.

జడలో మల్లెపూలని తనివారా ఆఘ్రాణించాడు. చీరని కొద్ది కొద్దిగా పైకి జరిపాడు, చీకటి! చీకటి! ఈ సన్నివేశంలో సునీత ముఖాన్ని కాంక్షగా వెలరేగే వివశత్వాన్ని చూడాలన్న బలీయమైన కోరికకి సంకెలలా, చీకటి.

బ్లౌజు హుక్స్ తీస్తున్నాడు. ఎత్తయిన రొమ్ముల మెత్తదనం తెలుస్తోంది. తనివితీరా ముద్దులు కురిపించాడక్కడ. నడుము కిందినుంచి చేతిని కిందికి జరిపి గుప్పెటని బిగించాడు విద్యుద్ఘాతం తగిలినట్టు అతన్ని బల్లిలా కరుచుకు పోయింది.

ఎగిసిన కడలి కెరటంలా ఆమెని ఆక్రమించుకున్నాడు.

రిథమాటిక్‌గా కదులుతున్న శరీరం, స్వేదంతో తడుస్తున్న శరీరం.

"ప్లీజ్, మెల్లిగా" కదలికని ఆపింది.

మరోసారి మంచం కిర్రుమంది.

ఆయాసంతో రొప్పుతున్నాడు కసిగా! అసహనంగా, నవారు పట్టీ 'ఢప్‌మని తెగిన శబ్దం, పోలీసు లాఠీ దెబ్బలా పైకి శబ్దం రాకుండా చీకటి కోరికకి జవాబుగా వగర్పు ఆయాసం'.

ఢబ్, టక్, కిర్ ఎంత ఆపిన శబ్దాలు వెలరేగుతూనే వున్నాయి.


"అబ్బా అవతల వాళ్ళకి వినబడుతుంది, మెల్లిగా" పళ్ళని గిట్టకరచి కసిరింది సునీత

ముందుగదిలో నాన్నా తమ్ముడూ, . వెనుక వంటింట్లో అమ్మా చెల్లి, మధ్యగదిలో తీరీతీరని కోరికల కార్చిమ్ములో మగ్గుతూ చాలీ చాలని సుఖాన్ని చీకటి గదిలో పొందాలనే తహతహ పడుతూన్న

వాళ్ళిద్దరికీ పెళ్ళయ్యాక అది ఐదో రాత్రి!

మరో ఐదు నిముషాలకి ఆగదిలో నిశ్శబ్దం ఆవరించింది. మారు వైపుచూస్తూ అసంతృప్తిగా పడుకున్నాడు శ్రీహరి.

భర్త ఛాతీమీద చేయి వేసుకుని మౌనంగా వుంది



సునీత.

తెల్లారాక ఇద్దరి ముఖాలూ నిద్ర లేమితో పీక్కుపోయాయి.

అందుకు కారణం 'అది' మాత్రం కాదని వాళ్ళిద్దరికీ తెలుసు!

○ ○ ○ ○ ○ ○

రైలుడబ్బాల్లా పొడుగ్గావున్న మూడు గదుల వాటా అది. ముందు వరండా గ్రిల్డ్‌ది. మధ్య ఓ గది వెనుకగా వంటగది. పెళ్ళయేదాకా వరండాలో తమ్ముడితో పాటు పడుకునే వాడు శ్రీహరి. తల్లీ చెల్లాయీ వంటింట్లో, నాన్న మధ్య గదిలో తనకు 'పెళ్ళి' అనే 'ప్రమోషన్' వచ్చేసరికి మధ్యగదీ, గదిలో ఉన్న నవారుమంచం తనకి వచ్చింది.

తండ్రి ఓ స్కూల్లో టీచరు. తల్లి పాతకాలం మనిషి. ఆవిడ చాలా భాగం వంటింట్లోనే గడిపేస్తుంది రోజూ. చెల్లాయికి పద్దెనిమిది ఏళ్ళు, తమ్ముడికి ఎనిమిది చాలా గేప్‌లో పుట్టారు ఇద్దరూ.

సరిగ్గా నెలరోజుల క్రితమే ఈ సంబంధం కుదిరింది. శ్రీహరి ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో ఫిట్టరు. వచ్చే జీతం తక్కువే అయినా ఉన్నంత భార్యని సుఖపెట్టగలననే నమ్మకం కుదిరాక పెళ్ళికి సరే అన్నాడు.

పెళ్ళి చూపుల్లో 'సునీతని' చూడగానే మనసు అయస్కాంతానికి అతుక్కుపోయిన ఇనుపముక్కలా అయిపోయింది.

ఆరుగురు ఆడపిల్లల్ని కన్నతండ్రి బాధ తెలిసిన సునీత ఆ సంబంధాన్ని తేలిగ్గానే ఒప్పుకుంది. చిన్న ఉద్యోగమైనా భర్త తనని ప్రేమగా చూసుకుంటే చాలనుకుంది.

'పిల్లాడు బుద్ధిమంతుడు' అనే ఒక్క క్వాలిఫికేషన్ తప్ప చెప్పుకో తగ్గ ప్రత్యేకతేమీ లేదు శ్రీహరిలో, మనిషి సన్నగానే ఉన్నా ఆరోగ్యమైన శరీరం అతనిది. ఉన్నంతలో మంచిబట్టలు వేస్తే తన భర్తా 'హీరో'లానే కన్పిస్తాడు అనుకుంది సునీత.

'నీలాంటి అందగత్తెకి ఆయన ఏంబావోలేదే'' చెల్లాయిలు తెగేసినట్టు చెప్పారు.

ఆ మాట విన్నరాత్రి ఆరుబయట మంచం మీద పడుకుని ఆలోచించింది. కనీసం తన పెళ్ళి అయితే నాన్నకి ఓ 'కుంపటి' చల్లారినట్టవుతుందన్పించి సరే అంది.

ముహూర్తాలు పెట్టారు.

ఎనిమిదివేల కట్నంతో పెళ్ళి బాజాలు మ్రోగాయి.

చదివింది ఇంటర్ వరకే అయినా తనలోని భావుకతతో జీవితాన్ని అందంగా ఊహించుకునే సునీత శ్రీహరి భార్య అయిపోయింది.

శోభనంనాడు చెల్లెళ్ళందరినీ బలవంతాన వాళ్ల మామయ్య వాళ్ళింట్లో దింపింది తల్లి. అక్కడా మూడేగదుల ఇల్లు.

ఉన్నంతలో నీట్‌గా సర్దింది గదిని

నవారు మంచం, పాత పరుపు మీద కొత్త దుప్పటీ, నలిగిన దిండుకి కొత్త గలీబు, నలగని మల్లెపూలగుత్తిలా ఎదురుగా నిలబడింది శ్రీహరికి.

గదిలోకి పంపించే కార్యక్రమం తాలూకు హడావిడి ఏదీ పెట్టుకోలేదు. నలుగురు ముత్తయిదువలు మాత్రం తాంబూలాలు పుచ్చుకుని దీవించారు.

తల్లి కళ్ళనీళ్ళు పెట్టుకుంది. కూతురి సున్నితమైన ఆవిడకు తెలుసు. కానీ తెలిసినా ఏంచేయగలదు. గది బయట కూతురిని దగ్గరకు తీసుకుని అంది ''సునీతా మీ ఆయనని మొదటి రోజునుంచీ మంచి చేసుకో, తాళి కట్టేనాటిదనుండి కాటికెళ్ళేదాకా తోడుండేది భర్త మాత్రమే, అతని ఆనందంలోనే నీసుఖముందని మర్చిపోకు'' తనకు తెలిసిన సంగతులు చెప్పింది. గది తలుపుదాకా తోడొచ్చింది.

కొత్త తెల్లచీరతో, సరికొత్తగా గుండెలమీద కితకితలు పెడుతున్న మంగళ సూత్రంతో గదిలోకి అడుగుపెట్టింది సునీత.

పాతికేళ్ళ బ్రహ్మచర్యంతో మరిగిపోతూన్న కోరికలా ఉన్నాడు శ్రీహరి, చదివే పుస్తకాలు, చూసే సినిమాలు, తీరని కోరికలు, జైలులాంటి



(బహ్మాచర్యం స్వేచ్ఛగా విముక్తి పొందబోతోంది.

మంచందాకా నడిచొచ్చి ఆగిపోయింది సునీత

తెలుగు భాషలో సాహిత్యాన్ని చదువుకుని తనలో తానొక స్వాప్నిక జగత్తు సృష్టించుకున్న ఆ కన్నె మదిలో హఠాత్తుగా 'జయదేవుడు' గుర్తొచ్చాడు.

"ప్రథమ సమాగమ లజ్జితయా పటుచాటు

శతైరనుకూలం

మృదుమధుర స్మిత భాషితయా శిధిలీకృతి జఘన

దుకూలం"

భుజంమీదపడ్డ భర్త చేతి స్పర్శతో శరీరం పులకించింది. ఆలోచనలు. ఊహలు అనుభవంతో సిద్ధిస్తున్నాయ్

ఇరవైరెండేళ్ళ ముగ్ధ సునీత, విచ్చుకున్న పుష్పంలాంటి యవ్వనం అదిరే అధరాలని అందుకున్నాడతను.

పరవశంగా కళ్ళు మూసుకుంది. అతని చేతులు మంచం మీదకి తనని చేర్చడం కలా నిజమా, అదేంటి కుచ్చిళ్ళు జారిపోతున్నాయి. మన్నని భుజాల ఒంపుని నిమురుతున్నాడు. గదిలో దీపం ఆరిపోయింది. సన్నటి బెడ్‌లైట్ వెలుగులో.

క్షణంలో తను 'పుట్టిన రోజు'ని గుర్తొచ్చేలా చేశాడు. సిగ్గు, సిగ్గు, సిగ్గు తనకన్యాత్వాన్ని కానుకిచ్చే క్షణం, మెల్లిగా అనునయిస్తున్నాడు. ఫరవాలేదు రసికుడే

"రతి సుఖసమయ రసాలస మాదర ముకుళితనయన

సరోజం.

నిస్సహనిపతి తమాలత యామధురిపునిధు

వనశీలం"

సిగ్గుతెరలు తొలిగిపోతున్నాయ్. సమాగమ ఆనందం పురులు విప్పుకుంటోంది. రెండు చేతులూ చాచింది ఆహ్వానిస్తూ. మరోసారి జయదేవుడు గుండెల్లో తీపి బాణాలు గుచ్చాడు.

"సరసఘనే జఘనే మమ శంబర దారణ వారణ

కందరే

మణిరశ నావసనాభరణా నిశుభాశయ

వాసయసుందరే

అలా గడిచాయి మూడురాత్రులూ!

సారెతో అత్తారింటికొచ్చేశాక మొదలైంది అసలు సమస్య. మూడు రోజులే కాబట్టి చెల్లాయిల్ని విడిగా దూరంగా పంపింది. ఏకాంతంలో స్వర్గాన్ని చవి చూడగలిగింది. కానీ యిక్కడెలా?

రెండు కర్టెన్స్ తెచ్చి వంటింటికీ వరండాకీ అమర్చింది. కాస్తనయం. కానీ పిల్రాత్రకో అంతా పడుకున్నారని దగ్గరవుదామన్నా ఈ మంచం శబ్దం, ఈ ఇరుకు ఎలా! ఎలా? ఎలా

○ ○ ○ ○ ○ ○ ○

మైడియర్ శ్రీవారూ!

రాత్రిబాగా అప్సెట్ అయ్యారు కదూ, కానీ ఏంచేస్తాం. "ఉన్నంతలో సుఖం' అంటే యిలాగే వుంటుంది మరి. కనీసం మనం ఒంటరిగా ఇంట్లో మాట్లాడుకునే ప్రైవసీ లేకే ఈ వుత్తరం. ప్లీజ్ ఈ రోజు త్వరగా సాయంత్రం ఇంటికి రండి సినిమాకెళదాం, హీరోహీరోయిన్లు డ్యూయెట్ డ్యాన్సుల మధ్య మనం తనివితీరా కబుర్లు చెప్పుకోవచ్చు. ఆ కబుర్లే సుమా!

లవింగ్లీ సునీత

కాఫీతో బాటే భార్య తన చేతిలో పెట్టిన స్లిప్‌ని చదువుకుని మురిసిపోయాడు శ్రీహరి. రాత్రి తాలూకు అసంతృప్తి ఎగిరిపోయింది. కాఫీతాగి ఓ చిన్న కాగితం మీద గబగబారాశాడు.. కప్పుకోసం భార్యరాగానే ఎవరూ చూడకుండా గబాల్న జాకెట్‌లోకి తోశాడా స్లిప్‌ని. క్షణంపాటు అక్కడ అతని చెయి చేసిన అల్లరేమిటో తెలిసిన సునీత తుర్రుమని పారిపోయింది.

బాత్‌రూంలో మెల్లిగా తెరిచింది.

మైడియర్ నీతూ!

నీ చిన్ని ఉత్తరం ఎంతో బాగుంది. రాత్రి నిజంగా అప్సెట్ అయ్యాను. ఎలా నాకేమీ అర్థం కావటంలేదు. చుట్టూ మనుషులున్నారన్న యావ మధ్య 'సుఖం' ఏముంది నాతలకాయ వ్, పోనీ సాయంత్రం సినిమాకెళ్దాం సినిమాలో నిన్నూ చెప్పను మ్మ్! వ్వ్

నీ హరి

సాయంత్రందాకా క్షణాల్ని లెక్క బెడుతూ కూచుంది సునీత. మామగారు స్కూల్‌కెళ్ళిపోయారు. పిల్లలూ ఆయన వెనుకే భర్తకి టిఫిన్‌బాక్స్‌ని పెట్టి యిస్తూ అలవోకగా చూసింది. ప్రాణం జివ్వుమంది హరికి. తల్లి అలికిడికి బుద్ధిమంతుడిలా సైకిలెక్కాడు. గుమ్మంలోంచి చెయ్యి ఊపింది సునీత.

ఆడబిడ్డ సరస్వతి డిగ్రీ ఫస్టియరు చదువుతోంది. పదింటికల్లా అంతావెళ్ళి పోయాక భోజనాలకి కూర్చున్నారు అత్తాకోడళ్ళు.

భోంచేస్తుంటే మెల్లిగా అందావిడ.

"అమ్మాయ్ కొత్త కోడలివి, నీకిలా చెప్పడం బావుండదేమో కానీ చెప్పక తప్పటం లేదు. మాది మామూలు సంసారం. చూస్తూన్నావుగా. పైగా చిన్న యిల్లు. త్వరలో మరోగది ఉండేలా ఇల్లు చూడమని అబ్బాయికి చెప్పాను. అసలే వయసొచ్చిన పిల్ల ఇంట్లో వుందామె.

ఆవిడ భావం అర్థమైనట్లుగా గిర్టీగా తలొంచుకుంది సునీత

"నిన్ను తప్పు పడుతున్నాననుకోకు. ఎంత కొడుకైనా ఇలాంటి విషయం వాడికి చెప్పలేకే నీకు చెప్పేది. రాత్రి మంచం శబ్దాలు, పక్కగదిలోనే సరస్వతి నాతోపాటు వుందని మర్చిపోకండి"

సిగ్గుతో చచ్చిపోయినంత పనైంది. 'అలాగేనండీ' తలొంచుకునే భయంగా అంది.

కంచాలు తీస్తూ మళ్ళీ అందావిడ "నేనిలా అన్నానని బాధపడకు"

ఛ! అదేం లేదండీ' కళ్ళలోకి నీళ్ళు గిర్రున తిరిగినయ్


ఆ మధ్యాహ్నం పడుకుందామన్నా నిద్దర పట్టలేదు. అత్తగారు వంటింటి గడపమీద తల పెట్టుకుని పడుకుంది.

సూదీదారం తెచ్చి రాత్రి తెగిన నవారుని కుట్టటం మొదలు పెట్టింది. ఓపిగ్గా ఒక్కతే కూచుని అటూ యిటూ తిరుగుతూ నవారు బిగించింది. చేతులు యాంత్రికంగా పనిచేస్తుంటే మనసు మధురోహల్లో తేలియాడింది. 'మావ కేల మల్లియ పూపొదరింట'

## సిలిగురిలో సోనువాలియా



ఎప్పుడూ కొత్తవారిని ప్రోత్సహిస్తానని చెబుతూ కొత్త అమ్మాయిలను తన చిత్రాల్లోకి తీసుకునే రిషీకపూర్ వారితో సరాగాలు పాడే విషయంలో మాత్రం ఏమాత్రం వెనుకబడి లేదు. ఇటీవల సెక్సీ సోనూవాలియాతో సిలిగురిలో శృంగార యాత్ర జరిపినట్లు వార్త.



## ఫరా నిరసన



అమితాబ్ సరసన నటించాలని నటీమణులు కలలుకంటారు. అయితే ఇటీవల అమితాబ్ చిత్రం 'ఖుదాగవా'లో నటిస్తున్న ఫరా దర్శకుడు ముకుల్ ఆనంద్ తనను అలక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా తనంతటతానే ఆ చిత్రం నుండి వైదొలగింది.

కలవాలనే చిలిపి కోరిక వాస్తవంలో, దూది పింజంలా తేలిపోతోంది.

"చీర లొద్దు, సారెలొద్దు, మణులొద్దు, మాన్యాలొద్దు నాకు మగడి పొందేచాలు" ఎప్పుడో చదివిన వర్ణనలు స్ఫురణలోకొస్తున్నాయ్. ఇంద్రుడి కోసం పరితపించిన అహల్య గుర్తొచ్చింది.

"ఎన్నటికోగదా వన్నెకాని యురంబుగిచ్చి గుబ్బల
గ్రుచ్చి కౌగలింతు"
సరసము చేయరాకు నను జన్నులపై చేయివేయబోకు"
అంటూ కవ్వించిన మదన కదనాలు గుర్తొచ్చాయి.

భారంగా కళ్ళుమూసుకుంది. అంతలోనే అత్తగారి మాటలు తలపుకురాగానే ఉత్సాహం మీద కడివెడు నీళ్ళు దిమ్మరించినట్టు నీరసపడిపోయింది.

ఆ వారం అంతా సూపర్‌వైజర్‌ని బతిమాలి ఫస్ట్‌షిఫ్ట్ వేయించుకున్నాడు శ్రీహరి.

సాయంత్రం నాలుగున్నరకల్లా వచ్చేశాడు.

వేడివేడిగా ఉప్మాచేసి పెట్టింది అత్తగారు. టిఫిన్ అందిస్తూ అతని కళ్ళలోకి చూసింది.

మెల్లిగా గుసగుసగా అన్నాడు "ఇది మధ్యగది అయిపోయింది నా సామిరంగా ఇదే కాస్త పెడగా వున్నదయితేనా నిమా"

అతని కళ్ళలో కోరిక ఉలిక్కిపడి బయటికి పరుగెత్తింది.

సినిమాకి బయలుదేరుతుంటే తమ్ముడు వెంట పడ్డాడు. తల్లి వార్ణ కసిరి వద్దనేసరికి బిక్కముఖం పెట్టాడు. కాని ఒంటిగానే భర్తతో సినిమాకి బయల్దేరింది సు త.

దారిలో మల్లెపూలు కొన్నాడు.

సినిమా చూస్తూ తృప్తిగా భర్త భుజంమీద తల ఆన్చి కళ్ళు మూసుకొనంది. తెరమీద సినిమా మీద ధ్యాస లేదు. ఆ చిరుస్పర్శతో ఆనందాన్ని అనుభవిస్తూ ఉండిపోయింది. భర్త చేతుల్ని 'అల్లరి' చేయకుండా తన చేతుల్తో ఆపేసింది.

"ఏమండీ'

"ఊ" భర్త తనని 'అండీ' అనే వెక్కిరింతతో కవ్వించటంతో ఊహల్లోంచి వాస్తవంలోకొచ్చింది.

"సునీ! ఎన్నాళ్ళిలా"

"ఎలా?"

"అదే! స్వేచ్ఛగా తనివారా తొలిరోజుల్ని గడపకుండా భయం భయంగా, దొంగల్లా" ఛ నాకేం హాయిగా అనిపంచడంలేదు" విరగ్గా అన్నాడు.

'నాకూ, కానీ ఏం చేస్తాం, ఓ పెద్దఇల్లు చూడండి. బెడ్‌రూం సెపరేట్‌గా ఓ పక్కగా వుండేలా"

"ఈ సిటీలో అలాంటి ఇల్లు దొరకటం మాటలా, అంతదాకా"

"అయ్యగారు ఓపిక పట్టాలి సార్. కాస్త ఓపిక చేసుకుని వాకబు చేయండి."

"అంతదాకా కపి నంతా ఉత్తరాల్లోనేనా" మెడమీద ముద్దు పెట్టుకున్నాడు

"ష్! ఎవరైనా చూస్తారు" దూరంగా జరిగింది.

'ఓహ్, ఇదో పాటైపోయింది నీకు, ఇంట్లో చప్పుడైతే ఎవరైనా వింటారని దగ్గరకి రావు, ఇక్కడా నిషిద్ధమంటే ఎలా"

"తప్పదు సార్, పబ్లిక్ రొమాన్స్ ఈజ్ ప్రొహిబిటెడ్" అల్లరిగా నడుముని చుట్టేస్తున్న చేతిని ఆపేసింది.

"ప్చ్ ఏం చేస్తాం, ఆ చీకటి గదిలో కాకుండా, ఓ వెన్నెల రాత్రి పెద్ద పందిరి మంచం మీద ట్యూబ్‌లైట్ వెల్తురులో కళ్ళనిండాఆశని నింపుకుని నిన్ను"

"స్టాప్, సెన్సార్ కట్, శుభం పడుతుందింకో నిముషంలో బుద్ధిగా కూచోండి"

నిస్సహాయంగా సీట్లో ఒదిగి కూచున్నాడు శ్రీ హరి

ఆ రాత్రి

నవారు మంచాన్ని వరండాలో వేసింది సునీత.

బోటనీ రికార్డ్ రేపు చూపించాలని రాత్రి పదింటిదాకా మేలుకుంది సరస్వతి, పరీక్ష పేపర్లు దిద్దుతూ అర్ధరాత్రిదాకా కోడల్ని తోడుగా కూచోబెట్టుకున్నాడు తండ్రి.

"దీనికి బుద్ధిలేదు" కసిగా దుప్పటి ముసుగుపెట్టాడు హరి.

పన్నెండు దాటాక వరండాలోనూ వంటింట్లోనూ లైట్లార్పి తలుపులు దగ్గరగా వేసింది సునీత

గోడవారగా వేసిన పరుపు మీద దుప్పటి ముసుగు పెట్టాడు హరి.

మెల్లిగా మోకాళ్ళమీద వంగి భర్త ముఖం మీంచి చిటికేసింది.

కోపంగా పక్కకి తిరిగాడు.

గాజుల్ని తీసి గూట్లో పెట్టి వచ్చింది. తలుపు మీదుగా కర్టెన్‌ని బాగా జరిపింది. టేబుల్ ఫేన్‌ని 'ఆన్' చేసింది. ఆసిలేషన్‌లేని ఫేన్‌గాలి విసురుగా వస్తోంది.

మెల్లిగా భర్త పక్కన పడుకుంది.

మెత్తగా వెచ్చగా తగులుతున్న స్పర్శ కవ్విస్తున్నా బింకంగానే పడుకున్నాడు హరి.

చేత్తో అతని జుట్టు చెరిపేస్తూ మెత్తగా బుగ్గమీద ముద్దు పెట్టుకుంది.

మగాడికి ఆడది ఆ గ్రీన్ సిగ్నల్ యిస్తే చాలు!

శ్రీ హరి చప్పుడు కాకుండా ఆమె పెదాల్ని మూసేశాడు!

○ ○ ○ ○ ○ ○ ○

'సీతా ఏంటి పీత లాగా!

పగళ్ళు కుదరదు. రాత్రిళ్ళు మీకు నైట్ షిఫ్ట్ లేనిది నెలలో సగం రోజులే. ఆ సగంలో సగం రోజులు మీ నాన్నగారో చెల్లాయో రాసుకుంటుంటే మీ అవస్థ చూస్తుంటే అబ్బ చెప్పద్దూ, భలే ముచ్చటేస్తుంది. డియర్ హబ్బీ, ఇంటి సంగతేం చేశావ్, కొత్తఇంటిని తీసుకున్నాక ఈ సునీతని మీ ఇష్టం వచ్చి! ఊ! ఉంటామరి, బట్టలుతకాలింకా అత్తగారు పిలుస్తున్నారు.

మీ సునీత 'పీత' కాదు!

నాముద్దుల భార్యామణీ!

ఇంత మెకానికల్ లైఫ్‌లోనూ నీ రాక ఎంత రిలీఫో చెప్పలేను. ఇంటికోసం సీరియస్‌గా ట్రై చేస్తున్నా. బజార్లో వస్తూంటే చూశా పావురాయి రెక్కలూ ఎంత మృదువుగా ఉందో 'సీ త్రూ నైటీ'ట నీకు కొంటాను అందులో నువ్వు, మన ఒంటరి గది మరీ మిఠాయిలా ఊరించేస్తోంది కదూ.

నీ హా



రోజులు గడుస్తున్నాయ్, పగళ్ళు విరహం, ఏ అర్ధరాత్రికో ఊరంతా మటు మణిగాక నిద్రకళ్ళతో బద్ధకంగా ఏక శయ్య ఒకే ఇంట్లో భార్యా భర్తలమయ్యాక కూడా ఉత్తరాలు రాసుకోటం గమ్మత్తయిన ఫీలింగ్, వింత థ్రిల్‌గా వుంది.

"ఇప్పటికి మూడుఇళ్ళు చూశా, ఒకటి అమ్మకీ మరోటి నాన్నకీ, ఇంకోటి నీకూ నచ్చలేదు. ఎలాగోయ్ ఇక నావల్లకాదు. లేకపోతే రెండేగదుల ఇల్లుంది మనం దూరంగా విడిగా వెళ్ళిపోతే ఆలోచించు"

నీ హరి

శ్రీవారూ!

తప్పుకాదూ, కోడలొచ్చి కొడుకుని కొంగున కట్టుకుని ఎగిరిపోయిందనే మాటని నేను పడలేను. అత్తగారు ఆరడి పెడుతూంటే పడక పోతే విడిగా వెళ్ళాలి, మీ అమ్మ మా అమ్మలేని లోటు తీరుస్తోంది. అలాంటి ఆలోచన్లు వద్దు. సరస్వతి పెళ్ళయిపోతే ఉయ్ విల్ బి ఫ్రీ పెద్దఇల్లు చూడండి

మీ నీత

షిఫ్టులో కూడా వీలు దొరికితే చాలు సునీతకి లెటర్స్ రాయటం మజా మజాగా వుంది హరికి.

మైలవ్

ఇవ్వాళో గుడ్‌న్యూస్ తెలిసింది. నాకు త్వరలో 'ఫోర్‌మెన్'గా ప్రమోషన్ రాబోతోంది. ఇంత మంచి వార్త చెప్పినందుకు నాకేమిస్తావ్. రాత్రంతా 'ఛఫ్ సిగ్గులేకపోతేసరి' అని ముద్దుగా నువ్వు విసుక్కుంటే మరింత ముద్దొస్తావ్. ఎవరైనా వింటే నవ్వుతారు. పెళ్ళయిన మూడు నెలలకి కూడాపెళ్ళాన్ని కళ్ళారా 'లైటు' వెల్తురులో చూసుకోలేదంటే ప్స్ చెప్పు ఏమిస్తావ్?

నీ హబ్బి

ఫెంటాస్టిక్!

మీ లెటర్ చదివి చాలా థ్రిల్లింగ్‌గా ఫీలయ్యాను. దొరవారికి ప్రమోషన్ ఎన్నిసార్లు మీ లెటర్‌ని ముద్దులు పెట్టుకున్నానో, ప్స్ అక్కడ మీ చెంప ఉంటే బాగుండుననుకుంటున్నారు కదూ ఊహు. మీరిచ్చే ప్రజెంట్ కన్నా గొప్ప ప్రజెంట్ నేనూయిస్తా. త్వరలో రావచ్చు. మీకు మరీ సిగ్గు లేకుండా పోతోందీమధ్య. చూస్తున్నావుగా "లైటు వెలుతురులేని చీకటిగదిలో మీ ఘనకార్యాలు నేనెరుగనా స్వామీ! అలా రాసి నన్ను సిగ్గుతో చంపకండి. త్వరగా ఇల్లు చూడండి.

మీ...సు...త

లవ్లీ డార్లింగ్

ఇల్లు దొరికింది. నాలుగ్గదుల ఇల్లు వరుసగా మూడు గదులు పెడగా ఓగది. ఇంగ్లీషులో 'యల్' షేప్ పోర్షన్ నీకు బాగా నచ్చుతుంది.

నీ

"థాంక్యూ!

చాలా బాగుంది ఇల్లు వచ్చే గురువారంనాడు మారిపోదాం, అడ్వాన్స్ ఇచ్చేయండి. శుక్రవారంనాడు తలంటు పోసుకుని మల్లెపూలు పెట్టుకుని తెల్లచీర కట్టుకుని మీ ముందుకొస్తా చూస్కోండి. ఆపైన మీ యిష్టం మీకు తెలుగు బాషే వస్తుందిగా. తారా శశాంకం గుర్తొస్తోంది. అర్థమేంటని అడక్కండి. అర్థంచేసుకోండి.

"మగని నతిక్రమించిన మానిని కిందగదంటి ఒప్పితిన్
మగడు మగండనంగ మది ముక్కవ ఎవ్వని యందో,
కంటికింపగునతడెవ్వడో యాతడె, యాతని
గాదనియన్యుగూడినన్ దగదది కాముకీజనుల ధర్మము
మర్మము నేనెరుంగుదున్"

ఆ ఆకరిగా ఇంకోమాట

శుక్రవారం నుంచీ మూడు రోజులు సెలవు పెట్టండి

ఎందుకంటావా బుద్ధూ అందుకే!

పియస్ ఆరోజే ఓ స్వీట్‌న్యూస్ చెబుతా

నీ టిక్లింగ్ స్వీటీ

గురువారం నాడు ఇల్లు ఖాళీ చేసేశారు. మధ్యాహ్నానికల్లా సామాను బండెక్కింది.

ఓపిగ్గా కొత్త ఇంట్లో సామను సర్దింది సునీత. తన అభిరుచికి అనుగుణంగా కాస్త అద్దె ఎక్కువైనా ఎంతో నచ్చిందా ఇల్లు. తమ పడకగదిని ఇంకాస్త అలంకరించింది

గురువారం సెకెండ్‌షిఫ్ట్‌కెళ్ళాడు హరి. మర్నాటి నుంచీ మూడురోజులు శెలవు శాంక్షన్ అయింది. మరో వారంలో 'ఫోర్‌మెన్'గా ఆర్డర్స్ వస్తాయని తెలిసింది. హుషారుగా పని చేస్తున్నాడు. సునీత రాసిన లెటర్ని మరోసారి చదువుకున్నాడు.

మిషన్‌మీద ఆపరేట్ చేస్తున్నవాడల్లా కాలి కింద ఉన్న గ్రీజుడబ్బాని చూసుకోకుండా కాలు ముందుకేశాడు.

జర్రున కాలు జారడం కదులుతున్న మిషన్‌మీద ముఖం కొట్టుకోవటం ఒకేసారి జరిగాయి.

"అమ్మా" కెవ్వుమన్నాడు.

○ ○ ○ ○ ○ ○

అలంకరించిన గదిని మరోసారి తృప్తిగా చూసుకుంది సునీత, పడుకోబోతుంటే ఫేక్టరీ నుంచి శ్రీహరి ఫ్రెండ్స్ వచ్చారు.

పదకొండింటి వేళ ఆ ఇల్లు ఘొల్లుమంది!

○ ○ ○ ○ ○ ○

ఆర్నెల్లు గడిచినయ్!

చేతి కర్ర టక్కు టక్కుమనే శబ్దం గదిలో వికృతంగా శబ్దం చేస్తోంది. తడుముకుంటూ నడుస్తున్న శ్రీహరి తూలిపడబోతే పట్టుకుంది ఆసరాగా.

బయట వెన్నెల పుచ్చపువ్వులా విచ్చుకుంది.

శూన్యమైన కళ్ళతో చూస్తున్నాడు. యాక్సిడెంట్‌లో కళ్ళుపోయాక వెలుతురు గదిలో భార్యని తనివారా చూడాలనే చీకటి కోరిక 'చీకటి' గానే మిగిలిపోయింది. కంపాషనేట్ గ్రౌండ్స్‌మీద సునీతకి ఓ చిన్నజాబ్ దొరికింది. ఇప్పుడు తను వెళొచ్చేదాకా హరి ఎదురు చూస్తున్నాడు.

"ఏమండీ"

"ఊ బయట వెన్నెల బాగా ఉండి ఉండాలి. ఇవాళ పౌర్ణమి కదూ ఆనాటి అనుభవం కన్నా ఈనాటి అనుభూతి హాయిగా వుందినాకు"

"అవును" నిరాసక్తంగా అంది.

ఎత్తుగా ఉన్న ఆమె పొట్టని నిమురుతూ అన్నాడు.

"ఆరునెలల క్రితం నువ్వు చెప్పాలనుకున్న స్వీట్ న్యూస్ ఎప్పుడు బయటకొస్తుంది?"

" "

"ఏడుస్తున్నావా?" గాబరాగా దగ్గరికొచ్చాడు.

"ఏమండీ" భర్త ఒళ్ళో తలదాచుకుంది ఏడుస్తూ

"పిచ్చీ నీ నగ్నత్వం చూడకపోయినా ఈ కళ్ళు గుడ్డివైనా నామనసు నీలో పరిపూర్ణత్వాన్ని చూడ గలుగుతోంది. దానికి లైట్ల వెలుతురక్కర్లేదు. లైటు తీసేసి ఈ గుండెమీద పడుకో. చందమామలాంటి పాపాయి నీ కడుపులో వుంది" ఆనందంగా అన్నాడు.

సునీత తృప్తిగా నిట్టూర్చింది, భర్త ఒడిలో కళ్ళు మూసుకుని!

